# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

బుధవారం
17.12.2025

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకులు
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



చదవండి..చదివించండి
నిఖార్సైన పత్రిక
9618616110
8074124190


## బెదిరింపులకు భయపడొద్దు

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు. ఒక ఎమ్మెల్యే అయితే 'నన్ను ఓడించి చంపేస్తే.. నేను మిమ్మల్ని గెలిచి చంపేస్తా' అని బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు.

**కాంగ్రెస్ ఎమ్మెల్యేలది మితిమీరిన ప్రవర్తన** | **కొత్త సర్పంచ్‌లకు కేటీఆర్ భరోసా**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని, ప్రజలను మరియు ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బరితెగించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్ నగర్ నియోజకవర్గాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు.

5



## సింగరేణి సీఎండీగా ఐఏఎస్ కృష్ణ భాస్కర్



**గోదావరిఖని :** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను నియమించారు. ప్రస్తుతం టీజీ జెన్ కో సీఎండీగా పనిచేస్తూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్న 2012 ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సింగరేణి ఇన్‌చార్జి చైర్మన్‌గా కొనసాగించనున్నారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతున్న బలరాం పదవీ కాలం ముగియడంతో ఆయన స్థానంలో కృష్ణ భాస్కర్‌ను నియమించారు. గతంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా సుదీర్ఘకాలం పనిచేసిన కృష్ణ భాస్కర్ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని జెన్కోలో చైర్మన్‌గా కొనసాగుతున్నారు.




5

## కామెరూన్‌పై కాసుల వర్షం


**కామెరాన్ గ్రీన్‌ను రికార్డు ధరకు కొనుగోలు చేసిన కేకేఆర్**

**హైఎస్ట్ ధర పలికిన విదేశీ ఆటగాడిగా రికార్డు**

కామెరాన్ గ్రీన్ రూ.2కోట్ల బ్రేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చాడు. ప్రారంభంలో ముంబయి ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ అతన్ని తీసుకునేందుకు ఆసక్తిని చూపించారు. ఆ తర్వాత కోల్‌కతా నైట్‌రైడర్స్ పోటీ పడింది. కేకేఆర్, రాజస్థాన్ రాయల్స్ సైతం పోటీపడ్డాయి. దాంతో రూ.13కోట్ల వరకు ధర పెరగ్గా.. ఆ తర్వాత సీఎస్‌కే సైతం వేలంలోకి ఎంట్రీ ఇచ్చింది. చెన్నై, కేకేఆర్ మధ్య పోటీలు రసవత్తరంగా సాగింది. చివరకు కేకేర్ కామెరాన్ గ్రీన్‌ను రూ.25.20కోట్ల కొనుగోలు చేసింది. ఇప్పటి వరకు జరిగిన వేలాల్లో అత్యధిక ధరను దక్కించుకున్న మూడో ప్లేయర్‌గా ఆస్ట్రేలియా ప్లేయర్ నిలిచాడు.

## ఉపాధి బిల్లుపై అట్టుడికిన పార్లమెంట్

- నిరసనల మధ్య జీ రామ్ జీ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రం
- జాతిపితను అవమానించడంపై ప్రతిపక్ష పార్టీల ఆగ్రహం
- బాపూజీ ఫొటోలతో వెల్‌లోకి దూసుకెళ్లిన సభ్యులు
- బిల్లును పార్లమెంటరీ కమిటీకి పంపాలని డిమాండ్



6

## చిల్లరగాళ్ల గురించి మాట్లాడను

**కాంగ్రెస్‌లో గ్రూపులపై మంత్రి సురేఖ సంచలన వ్యాఖ్యలు**

**కొండా దంపతులను ఎదుర్కోలేకే వెనుకాల గోతులు**

కాంగ్రెస్ పార్టీలో ఉన్న చిల్లరగాళ్ల గురించి మాట్లాడనని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆమె గ్రేటర్ వరంగల్ 41వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.



6

# పూర్వ ప్రాథమిక విద్యతో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- విద్యార్థులకు ఏకరూప దుస్తులు, లెర్నింగ్ మెటీరియల్ పంపిణీ
- పాఠశాలల పట్ల తల్లిదండ్రులు విశ్వాసం పెంపొందించాలి

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

మంగళవారం పెద్దపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ పిల్లలకు ఏకరూప దుస్తులు,లెర్నింగ్ మెటీరియల్,ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పిల్లలకు బలమైన పునాది అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసిందని,ఇక్కడ చదువుతున్న పిల్లలకు యూనిఫామ్,లెర్నింగ్ మెటీరియల్,ఆట వస్తువులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు క్రమము తప్పకుండా పాఠశాలలకు పంపించాలని,ప్రభుత్వం కల్పిస్తున్న అవకశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్వ ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని,ఈ దశలో అందించే విద్య ఆటలు అభ్యాస సామాగ్రి పిల్లల సర్వతోముఖ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 58 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం మంజూరు చేసిందని,వీటికి అదనంగా మరో 5 పీఎం శ్రీ పూర్వ ప్రాథమిక పాఠశాలలు పనిచేస్తున్నాయని, జిల్లాలు మొత్తం పూర్వ ప్రాథమిక పాఠశాలలో 720 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక



సదుపాయాలు అందించడమే కాకుండా పాఠశాలల పట్ల తల్లిదండ్రులు విశ్వాసం పెంపొందించేలా ప్రభుత్వం పని చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపా ధ్యాయులు,అధికారులు పాల్గొన్నారు.

# సర్వేకు సహకరిద్దాం..కుష్ఠును జయిద్దాం

## రావులపల్లిలో అవగాహన సదస్సు

**వాస్తవం:తుంగతుర్తి**

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్ఠు వ్యాధి నిర్ధారణపై ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి 31 వరకు 'కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం' చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమయంలో ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి, ఎవరికైనా స్పర్శ లేని రాగి రంగు మచ్చలు ఉన్నాయేమో పరిశీలిస్తారని పేర్కొన్నారు. వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి 'బహుళ ఔషధ చికిత్స' అందిస్తే కుష్ఠు పూర్తిగా నయమవుతుందని, నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలందరూ సర్వేకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవికుమార్, వైద్యాధికారి విజయ్ కుమార్,ఔషధ నిపుణులు శోభారాణి, కుష్ఠు నివారణ విభాగ పర్యవేక్షకులు గాజుల సోమన్న, ఆరోగ్య సహాయకులు నరసింహాచారి, నవీన్ కుమార్ మరియు ఆరోగ్య కార్యకర్త (ఏఎన్ఎం)లు పాల్గొన్నారు.





# ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

**వాస్తవం:కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బీఎల్ఎం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన 3వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, జనరల్ అబ్జర్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి పంపిణీ చేసే పోలింగ్ సామగ్రి సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్ఓ) ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అలాగే పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఆహార వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ, ఎంపీఓ, డీటీ, పీఎస్, గిర్దావర్‌తో పాటు ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి


## డిప్యూటీ కలెక్టర్‌ని కలిసిన దళిత సంఘాల నాయకులు

**వాస్తవం:ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్**

రామగుండం పారిశ్రామిక ప్రాంతం ఎఫ్సిఐ క్రాస్ రోడ్, ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌కు ఎదురుగా ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా జి ప్లస్ ఫోర్ భవనాలను నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న భవన నిర్మాణ యాజమాన్యాలపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా డిప్యూటీ కలెక్టర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్ అరుణశ్రీని దళిత సంఘాల ఆధ్వర్యంలో కలసి వివరించి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ వెంటనే స్పందిస్తూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రామగుండం కార్పొరేషన్, ప్రభుత్వ అనుమతులు లేకుండా భవనాలు నిర్మిస్తున్న వాటిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ జన చైతన్య సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్,



ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గద్దల అనిల్ కుమార్, టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ పాల్గొన్నారు.

# సింగరేణికి బొగ్గు గనులను కేటాయించకుంటే ఆందోళనలు చేపడతాం

**వాసిరెడ్డి సీతారామయ్య**

**గోదావరిఖని :** సింగరేణిలో యాజమాన్యం గుర్తించిన బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు సంస్థలకు ఇస్తే బొగ్గు తవ్వకాలను అడ్డుకుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య హెచ్చరించారు. మంగళవారం ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లను సింగరేణికి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ఆదాని గ్రూప్, ఏ.ఎం.ఆర్, మెగా కృష్ణా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన జెన్ కో సంస్థలు టెండర్ లో పాల్గొనేందుకు టెండర్ ఫారాలు కొనుగోలు చేశారని ఆయన ఆరోపించారు. సింగరేణి బొగ్గు బ్లాక్స్ ప్రైవేటు కు వెళితే సింగరేణి మనుగడ కుంటుపడుతుందని ఆయన ఆరోపించారు. కార్మికులు, అధికారుల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణికి చెందిన బొగ్గు గనులు దక్కాలంటే కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా సింగరేణిలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలు, యూనియన్‌లు చేసిన పోరాటాల స్ఫూర్తితో సింగరేణిలో ఉద్యమాలు చేయడం వల్ల సింగరేణి మనుగడ కొనసాగుతుందన్నారు. ప్రభుత్వాల తీరు మారకుంటే సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో అన్ని కార్మిక సంఘాలను, రాజకీయ పార్టీలను, కోల్ బెల్ట్ శాసనసభ్యులతో కలిసి పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, ఏఐటియుసి ఆర్జీ త్రీ బ్రాంచి కార్యదర్శి మందల రాంచంద్రారెడ్డి, నాయకులు సిర్ర మల్లికార్జున్, దాసరి శ్రీనివాస్, ఇజ్జగిరి రాజు, దాసరి అనిల్, అజీం పాషా, ఆకుల సురేష్, కీర్తి శేఖర్, దేవేందర్ రెడ్డి, బొల్లి శ్రీనివాస్, దోరగండ్ల మల్లయ్య, ఎర్రగొల్ల చేరాలు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఏరులై పారుతున్న మద్యం..డబ్బు

**ఎల్లారెడ్డిపేటలో ఎన్నికల వేళ రాజకీయ ఉత్కంఠ**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**




ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అధికార పార్టీకి చెందిన నాయకులు తమ అభ్యర్థిని గెలిపించేందుకు చివరి రోజు ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓటుకు వెయ్యి రూపాయలు, ఇంటికి కిలో చికెన్, మద్యం, చీరల పంపిణీ కోసం ముందుగానే ఏర్పాట్లు చేసుకున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. ఉదయం నుంచే గ్రూపులుగా ఏర్పడి పలు కాలనీల్లో ఈ పంపిణీ కొనసాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే, ప్రజలు మాత్రం "డబ్బులు తీసుకున్నా ఓటు ఎవరికివ్వాలో మాకు తెలుసు" అంటూ స్పష్టంగా చెబుతున్నారు. ఈ వ్యవహారం అధికారులకు తెలిసినా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మద్యం, డబ్బులు, చీరలు పంచుతున్న ప్రాంతాలకు వెళ్లి ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఎవరి ప్రలోభాలకు లోనుకావద్దని కోరుతున్నాయి. అలాగే, అక్రమంగా డబ్బులు పంచిన వారిపై తగిన సమయంలో గట్టి గుణపాఠం చెబుతామని బీఆర్ఎస్ నాయకులు చర్చించుకుంటున్నట్లు సమాచారం. మొత్తానికి ఎల్లారెడ్డిపేటలో మద్యం–డబ్బు రాజకీయాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.

# గోలివాడలో అయ్యప్ప స్వామి పడిపూజ



**వాస్తవం : అంతర్గాం**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ– మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ –మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా కుటుంబ సభ్యులు అయ్యప్ప మాల వేసుకోవడం జరుగుతుందని అలాగే మహా పడి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి –మహేందర్ రెడ్డి, కుమారులు మట్ట శ్రావణ్ దంపతులు, అయ్యప్ప స్వాములు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**అందజేసిన అలి రాజపేట సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు**

**వాస్తవం : జగదేవ్ పూర్**



జగదేవపూర్ మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంలో మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన పసుల జోజి (75) మృతిచెందగా మృతుడి కుటుంబ సభ్యులను నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్ తోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు చేయూతనందించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ క్రమంలో తమ పంచాయతీ పాలకవర్గంతో పాటు గ్రామంలోని బిఆర్ఎస్ నాయకుల సహకారంతో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రవీందర్ రెడ్డి సైమాన్ రెడ్డి, పసుల ఆంథోని, పండుగ కృష్ణ అంతోని రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బాపు రెడ్డి ఉప సర్పంచ్ గోవింద్ పోలు సభ్యులు వెంకటయ్య, కర్రె శీను, జ్యోతిజోజప్ప కృష్ణవేణిమహేష్, మల్లేష్, శిరీషపతిరుపతి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## హన్మాజీపేటలో ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొని పలువురికి గాయాలు



**వాస్తవం: వేములవాడ:** వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామ సమీపంలో ఎస్సార్ పెట్రోల్ బంక్ దగ్గర మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్యాసింజర్ ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన స్థానికులు సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు.

# మూడవ విడత ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

**పోలింగ్,కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేడు నిర్వహించే మూడవ విడత పోలింగ్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్,ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా 730 పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.జిల్లాలోని మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు ముస్తాబాద్ , ఎల్లారెడ్డిపేట,గంభీరావుపేట పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఎన్నికల విధులపై దిశా నిర్దేశం చేశారు.ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రూట్ మొబైల్స్ 33 జోనల్ టీమ్స్ 6 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), క్విక్ రియాక్షన్ టీమ్స్ 4 , స్ట్రయికింగ్ ఫోర్స్ :2 ఏర్పాటు చేసి మొత్తం 730 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మంగళవారం వివరిస్తూ....పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని, రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.

**ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం**

**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం, గెలిచిన అభ్యర్థులు, లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు,సభలు,బైక్ ర్యాలీలు,డీజేలు వంటి కార్యక్రమాలు





నిర్వహించడం పూర్తిగా నిషేధమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు .ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగా లంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**మూడో ఫేజ్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పరిశీలన**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ ఎన్నికలు బుధవారం నిర్వహించనున్న ఎన్నికల్లో అర్హులందరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు.జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల్లో మూడో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వీర్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించి, అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు.ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో బుధవారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 80, వార్డుల్లో 551 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని వెల్లడించారు. ఎన్నికలకు నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 914 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు 1,244 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ టీంలు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరి చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00






గంటల వరకు పోలింగ్ ఉంటుందని వివరించారు.మధ్యాహ్నం 2.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. ఓటర్లు అందరు తమ ఓటు హక్కు వినియోగించుకునేం దుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.ఈపరిశీలనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మండల ప్రత్యేక అధికారులు క్రాంతి కుమార్, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు ముక్తార్ పాషా, సుజాత, ఎంపీడీఓలు శ్రీ లేఖ, సత్తయ్య, నటరాజ్, ఎంపీఓలు, అధికారులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు భయపడొద్దు

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు. ఒక ఎమ్మెల్యే అయితే 'నన్ను ఓడించి చంపేస్తే.. నేను మిమ్మల్ని గెలిచి చంపేస్తా' అని బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు.



## కాంగ్రెస్ ఎమ్మెల్యేలది మితిమీరిన ప్రవర్తన | కొత్త సర్పంచ్‌లకు కేటీఆర్ భరోసా



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని, ప్రజలను మరియు ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బరితెగించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్ నగర్ నియోజకవర్గాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు.

**హైదరాబాద్,డిసెంబర్ 16:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని, ప్రజలను మరియు ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బరితెగించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్ నగర్ నియోజకవర్గాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. "కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారు. ఒక ఎమ్మెల్యే అయితే 'నన్ను ఓడించి చంపేస్తే.. నేను మిమ్మల్ని గెలిచి చంపేస్తా' అని బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు. ఎమ్మెల్యేల ప్రవర్తన చూసి కాంగ్రెస్ కార్యకర్తలు కూడా గ్రామాల్లో అరాచకాలు చేస్తున్నారు. సర్పంచులు ఎవరూ ఇలాంటి బెదిరింపులకు లొంగవద్దు. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోవడానికి ఈ ఎమ్మెల్యేలు ఎవరు? అవి వాళ్ల అబ్బ సొత్తు కాదు.. వాళ్ల అత్త సొత్తు కాదు. రేవంత్ రెడ్డి ఏమైనా తన భూములు అమ్మి గ్రామాలకు నిధులిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజల పైసలతో కడుతున్న ఇళ్లకు అర్హులను ఎంపిక చేసే పూర్తి అధికారం గ్రామ సభలకు, సర్పంచులకే ఉంటుంది. ఎవడైనా అడ్డుతగిలితే తాట తీసి లైన్ లో పెట్టండి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకే నిధులు దిక్కులేక ప్రపంచబ్యాంకుకు ఉత్తరాలు రాస్తున్నారని, అలాంటి సర్పంచ్ లకు ఏం ఇస్తారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండు సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయితీలకు ఇవ్వని కాంగ్రెస్, ఇప్పుడు ఎలా గ్రామాలకు నిధులు ఇస్తారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నేతలు తమ ఇండ్లు భూములు అమ్మి నిధులివ్వడం లేదని, ప్రజల సొమ్ములకు ధర్మకర్తలు మాత్రమే అని గుర్తుంచుకోవాలని కేటీఆర్ హెచ్చరించారు.గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి భిక్ష కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఐదు అంచెల పాలనలో గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి ఉందని గుర్తు చేశారు. "కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన రూ. 3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24% నుంచి 17%కి తగ్గించి హడావుడిగా ఎన్నికలు జరిపింది. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే రావాలి. ఆ నిధులను ఆపే హక్కు ఏ ముఖ్యమంత్రికి గానీ, ఎమ్మెల్యేకు గానీ లేదు. మీ హక్కుల కోసం కొట్లాడండి, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది" అని హామీ ఇచ్చారు. ఇందు కోసం జిల్లాకొక ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటుతోపాటు, స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.కేసీఆర్ పాలనలో పల్లెలు పచ్చగా ఉండేవని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అనాథలయ్యాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "కేసీఆర్ హయాంలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్యాంకర్, నర్సరీ, వైకుంఠ ధామం వచ్చాయి. తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శంగా నిలిచి 30 శాతం జాతీయ అవార్డులు గెలుచుకున్నాయి. కానీ నేడు పరిస్థితి దారుణం. ట్రాక్టర్లకు డీజిల్ పోయించే దిక్కు లేదు. రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడి బాధలు పడుతున్నారని, ఆ చెప్పుల లైన్లు కనపడితే ప్రభుత్వం పరువు పోతుందని ముఖ్యమంత్రి తెలివిగా 'యూరియా యాప్' అనే కొత్త స్కీమ్ తెచ్చారు. షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా?" అని ఎద్దేవా చేశారు.సర్పంచ్ ఎన్నికల కోసం ముఖ్యమంత్రి స్వయంగా జిల్లాలు తిరుగుతూ ప్రచారం చేయడం చరిత్రలో ఎన్నడూ లేదని కేటీఆర్ విమర్శించారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్, కేసీఆర్ వంటి నాయకులు ఏనాడూ సర్పంచ్ ఎన్నికల కోసం రోడ్ల మీద పడలేదన్నారు. రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే విజయోత్సవాల పేరుతో పరోక్ష ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. "ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. మీరు ఐదేళ్ల కోసం గెలిచారు, మిగిలిన సగం కాలం మన ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు చేసుకుంటారు. ఖానాపూర్, షాద్ నగర్ గడ్డపై మళ్ళీ గులాబీ జెండా ఎగురడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీ ఎన్నికల్లో ఐకమత్యంతో కలిసి పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఖానాపూర్ ఇంచార్జీ జాన్సన్ నాయక్, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామెరాన్ గ్రీన్‌కు రికార్డు ధర

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 మినీ వేలం ప్రారంభమైంది. వేలం ప్రారంభానికి ముందు ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ ప్రారంభోపన్యాసం చేశారు. ఆ తర్వాత ఐపీఎల్ వేలం మొదలు కాగా.. మొదట రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌తో జాక్ ఫ్రేజర్ మెక్‌గర్క్ వేలానికి వచ్చాడు. అతన్ని కొనుగోలు చేసేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు. ఆ తర్వాత డేవిడ్ మిల్లర్ వేలానికి రాగా.. ఢిల్లీ క్యాపిటల్స్ రూ.2కోట్ల బేస్ ప్రైజ్‌కు అతన్ని దక్కించుకుంది. టీమిండియా మాజీ ఆటగాడు, పృథ్వీ షా వేలంలోకి రాగా.. ఫ్రాంచైజీలు అతన్ని పట్టించుకోలేదు. రూ. 75లక్షల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి రాగా.. అతని వైపు ఆసక్తిని చూపించలేదు. ఆ తర్వాత రూ.కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలానికి వచ్చిన డెవాన్ కాన్వే‌ని సైతం పట్టించుకోకపోవడంతో అమ్ముడుపోలేదు. ఆ తర్వాత వేలానికి వచ్చిన కామెరాన్ గ్రీన్ రూ. 2కోట్ల బేస్ ప్రైజ్‌తో వేలంలోకి వచ్చాడు. ప్రారంభంలో ముంబయి ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ అతన్ని తీసుకునేందుకు ఆసక్తిని చూపించారు. ఆ తర్వాత కోల్‌కతా నైట్‌రైడర్స్ పోటీ పడింది. కేకేఆర్, రాజస్థాన్ రాయల్స్ సైతం పోటీపడ్డాయి. దాంతో రూ.13 కోట్ల వరకు ధర పెరగ్గా.. ఆ తర్వాత సీఎస్‌కే సైతం వేలంలోకి ఎంట్రీ ఇచ్చింది. చెన్నై, కేకేఆర్ మధ్య పోటీలు రసవత్తరంగా సాగింది. చివరకు కేకేర్ కామెరాన్ గ్రీన్‌ను రూ. 25.20కోట్లు కొనుగోలు చేసింది. ఇప్పటి వరకు జరిగిన వేలాల్లో అత్యధిక ధరను దక్కించుకున్న మూడో ప్లేయర్‌గా ఆస్ట్రేలియా ప్లేయర్ నిలిచాడు. వేలంలో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రిషబ్ పంత్ నిలిచాడు. పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రూ.27కోట్లకు దక్కించుకుంది. పంజాబ్ కింగ్స్ లెవెన్ జట్టు రూ.26.75 కోట్లకు శ్రేయాస్ అయ్యర్‌ను కొనుగోలు చేసింది. తాజాగా కామెరూన్ గ్రీన్ రూ.25.20 కోట్ల ధరతో మూడో స్థానంలో నిలిచాడు. అయితే, అత్యధిక ధర కు అమ్ముడయిన విదేశీ ఆటగాడిగా గ్రీన్ నిలిచాడు. ఇదిలా ఉండగా.. గ్రీన్ తర్వాత వేలంలోకి వచ్చిన ముంబయి ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్‌ను తీసుకు నేందుకు జట్లు ఆసక్తి చూపించకపోవడంతో అమ్ముడుపోలేదు.

# ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు..!





తెలంగాణ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు జరిగాయి. మార్చి 3న జరగాల్సిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం మ్యాథ్స్ 2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలను మార్చి 4న నిర్వహించనున్నట్లు పేర్కొంది. మార్చి 3న హోలీ పండుగ రావడంతో పరీక్షల తేదీల్లో ఈ మార్పులు చేసినట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. మిగతా పరీక్షలన్నీ యథాతథంగా జరుగుతాయని వివరించింది. ఇదిలా ఉండగా.. ప్రాక్టికల్ పరీక్షలు సైతం యథావిధిగా కొనసాగుతాయని చెప్పింది. ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 2న ప్రారంభమై 21 వరకు జరుగుతాయని.. ఇందులో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేసింది. ఈ మేరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మార్పులను గమనించాలని కోరింది. ఈ మేరకు సవరించిన షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.

# ఉపాధి బిల్లుపై అట్టుడికిన పార్లమెంట్

- నిరసనల మధ్య జీ రామ్ జీ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రం
- జాతిపితను అవమానించడంపై ప్రతిపక్ష పార్టీల ఆగ్రహం
- బాపూజీ ఫొటోలతో వెల్‌లోకి దూసుకెళ్లిన సభ్యులు
- బిల్లును పార్లమెంటరీ కమిటీకి పంపాలని డిమాండ్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16:**
గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించి వీబీ–జీ రామ్ జీ బిల్లును ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టడంపై విపక్ష సభ్యులు మంగళవారం పార్లమెంట్‌లో తీవ్ర నిరసన తెలిపారు. బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీని అవమానిస్తున్నదని ఆరోపిస్తూ బిల్లును ఉపసంహరించుకోవాలని వారు డిమాండు చేశారు. ఎంజీనరేగా స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)(వీబీ–జీ రామ్ జీ) బిల్లును కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెడుతూ మహాత్మా గాంధీని విశ్వసించడంతోపాటు ఆయన సిద్ధాంతాలను ప్రభుత్వం ఆచరిస్తున్నదని తెలిపారు. ప్రవేశ దశలోనే బిల్లుపై తీవ్ర వ్యతిరేకత ప్రకటించిన విపక్ష సభ్యులు పరిశీలన నిమిత్తం బిల్లును పార్లమెంటరీ కమిటీకి పంపాలని డిమాండు చేశారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు విపక్ష ఎంపీలు బిల్లులో మహాత్మా గాంధీ పేరును తొలగించడంపై అభ్యంతరం తెలిపారు. డీఎంకే సభ్యుడు టీఆర్ బాలు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామాల్లో నివసించి అక్కడి పేదల సంక్షేమం కోసం పాటుపడ్డారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 100 రోజుల పని కల్పించి వారిని ఆదుకున్న ఉదాత్తమైన బిల్లును(ఎంజీనరేగా)ను అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటి ప్రభుత్వం జాతి పితను అపహాస్యం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. ముసాయిదా చట్టం పట్ల తన తీవ్ర అభ్యంతరాన్ని ప్రకటించిన ప్రియాంక గాంధీ నరేగాను విప్లవాత్మక చట్టంగా అభివర్ణించారు. అప్పుడు ఆ చట్టాన్ని ఆమోదించినపుడు సభలోని సభ్యులందరూ ఆమోదం తెలిపారని ఆమె గుర్తు చేశారు. దేశంలోని నిరుపేదలకు 100 రోజుల ఉపాధి లభించిందని, కాని ప్రస్తుత బిల్లు పేదల ఉపాధి హక్కులను బలహీనపరుస్తున్నదని ఆమె ఆరోపించారు. ఇది రాజ్యాంగానికే వ్యతిరేకమని ఆమె తెలిపారు. నరేగా కింద చేపట్టిన పనులకు కేంద్రం 90 శాతం నిధులు అందచేసేలా చట్టం నిర్దేశించిందని, కాని ప్రస్తుత బిల్లు దాన్ని 60 శాతానికి తగ్గిస్తున్నదని ఆమె చెప్పారు. ఇది రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తుందని, ప్రత్యేకంగా జీఎస్‌టీ పరిహారం కోసం ఎదురుచూసే రాష్ట్రాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపగలదని ఆమె అన్నారు. ప్రతిపాదిత కొత్త చట్టం ద్వారా పథకంపై కేంద్ర పెత్తనం పెరిగి బాధ్యత తగ్గిపోతుందని ఆమె చెప్పారు. అధికార పార్టీ ఎంపీలు చేసిన కొన్ని వ్యాఖ్యలపై ప్రియాంక స్పందిస్తూ మహాత్మా గాంధీ తమ కుటుంబానికి మాత్రమే చెందిన వ్యక్తి కాదని, దేశంలోని ప్రతి కుటుంబానికీ చెందిన వ్యక్తని అన్నారు. ఈ బిల్లును పార్లమెంటరీ కమిటీకి పంపాలని ఆమె ప్రతిపాదించారు. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ప్రతిపాదిత చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ శ్రీరాముడి పేరును చెడగొట్టవద్దంటూ హితవు చెప్పే 1971 నాటి బాలీవుడ్ పాటను గుర్తు చేశారు. మహాత్మా గాంధీ ఫొటోలు పట్టుకుని కొందరు విపక్ష సభ్యులు వెల్‌లోకి ప్రవేశించారు.



మహాత్ముని విగ్రహం వద్ద నిరసన సభలోనుంచి వెలుపలకు వచ్చిన అనంతరం విపక్ష సభ్యులంతా కలసి పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కాంప్లెక్స్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రియాంక గాంధీతోపాటు సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, డీఎంకే ఎంపీ టీఆర్ బాలు, ఆర్ఎస్‌పీ ఎంపీ ఎన్‌కే ప్రేమ్‌చంద్రన్ తదితరులు నిరసన తెలిపారు. మహాత్మా గాంధీ,ని అవమానిస్తే దేశం సహించదు అంటూ వారు నినాదాలు చేశారు. చేతిలో మహాత్మా గాంధీ చిత్ర పటాలతో పార్లమెంట్ మకర్ ద్వార్ వద్దకు చేరుకున్న విపక్ష ఎంపీలు అక్కడ నుంచి ప్రేరణ స్థల్‌లో జాతి పిత విగ్రహం వద్దకు నడిచారు. దేశ స్వాతంత్ర్యోద్యమంలో అత్యంత కీలకమైన పాత్రను పోషించి జాతి ఆత్మను మేల్కొలిపిన మహాత్మా గాంధీని కేంద్ర ప్రభుత్వం అవమానిస్తున్నదని అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. కొత్తగా చేయడానికి ఏమీ లేకపోవడంతో ఎన్‌డీఏ ప్రభుత్వం పాత పథకాల పేర్లు మారుస్తున్నదని ఆయన ఎద్దేవా చేశారు. పథకాల పేర్లు మార్చడంలో మోదీ ప్రభుత్వం చూపుతున్న వ్యామోహాన్ని ప్రియాంక ఎండగట్టారు. మన జాతిపిత మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పథకం పేరును కూడా మారుస్తారా అని ఆమె నిలదీశారు.

# చిల్లరగాళ్ల గురించి మాట్లాడను

**కాంగ్రెస్‌లో గ్రూపులపై మంత్రి సురేఖ సంచలన వ్యాఖ్యలు**

**కొండా దంపతులను ఎదుర్కోలేకే వెనుకాల గోతులు**

**కరీమాబాద్, డిసెంబర్ 16 :**
కాంగ్రెస్ పార్టీలో ఉన్న చిల్లరగాళ్ల గురించి మాట్లాడనని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆమె గ్రేటర్ వరంగల్ 41వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆ సమయంలో అదే డివిజన్‌లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కార్పొరేటర్ గుండేటి నరేందర్ కాంగ్రెస్ నాయకుడి ఇంట్లో తేనేటి విందుకు హాజరయ్యారు. ఈ విషయమై మంత్రిని మీడియా ప్రశ్నించగా.. 'పార్టీలో కొందరు చిల్లరగాళ్లు ఉన్నారు.. వారి గురించి మాట్లాడను, మంత్రి హొదాలో వారిపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేసే స్థాయి కాదు, కొండా దంపతులను ఎదుర్కొనే దమ్ము లేక వెనుకాల గోతులు తీస్తున్నారు, ఆ గోతుల్లో వారే పడతారు, కొండా దంపతులను ఢీ కొట్టే స్థాయి స్వపక్షంలో గానీ, విపక్షంలో గానీ ఎవరికీ లేదు' అని మంత్రి పేర్కొన్నారు. కొంతకాలంగా కొండా దంపతులు.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్నదన్న ఆరోపణలు ఉన్నాయి. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలు ఏవైనా.. కొండా దంపతుల వర్గం, ఎమ్మెల్సీ బస్వరాజు వర్గాలుగా



చేపడుతున్న విషయం తెలిసిందే. తాజాగా మంత్రి సురేఖ పర్యటన, అదే డివిజన్‌లో ఎమ్మెల్సీ సారయ్య తేనేటి విందు అంశం చర్చనీయాంశంగా మారింది. మంత్రి పార్టీ నాయకులపై చిల్లరగాళ్లంటూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి.




# శ్మశాన వాటిక పనులను పరిశీలించిన కార్పొరేటర్



వాస్తవం : ఉప్పల్

నాచారం డివిజన్ లో 54 లక్షల రూపాయల వ్యయం తో బుడగ జంగాల స్మశాన వాటికలో చేపట్టిన అభివృద్ధి పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,స్మశానవాటికలో నిర్మించిన స్థానాల గదులను,బర్నింగ్ ప్లాట్ఫారం వెయిటింగ్ హాల్,ఇంకా స్మశానవాటికలో చిందర వందలుగా పిచ్చి మొక్కలు ఉన్నాయని వాటిని కూడా తొలగించి స్మశాన వాటికలో పాములు రాకుండా చేయాలని అధికారులకు ఆదేశించారు.స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన కరెంటు స్తంభాలకు తొందర లోనే వీధి లైట్లు ఏర్పాటు చేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. స్మశాన వాటిక అభివృద్ధిపై బుడగ జంగాల పెద్దలు చాలా సంతోషం వ్యక్తం చేయడం మొత్తం నియోజకవర్గంలోనే బుడగ జంగాలకు ప్రత్యేక స్మశాన వాటిక ఉండడం అది కార్పొరేటర్ ప్రత్యేక చొరవతో అభివృద్ధి చెందడం చాలా సంతోష మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఈ బాలకృష్ణ,ఏఈ వినీత్,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్,లడ్డు శివ నరసింహ,అంజయ్య, కృష్ణయ్య,రాము శంకర్, కృష్ణ,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ ఉద్యోగికి సన్మానం



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలోని మహిళా సాధికారికత విభాగంలో పనిచేస్తున్న మిట్టపల్లి అర్చన శ్రీలంకలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా జరిగిన త్రోబాల్ పోటీలలో బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో అర్చనకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఈ లక్ష్మీరాజం మాట్లాడుతూ....ఆమె ప్రతిభనుకొనియాడారు . ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి పట్టుదలతో దేశం తరపున ఆడి విజయం సాధించిందని గుర్తు చేశారు. చాలామంది సహ ఉద్యోగులు ప్రభుత్వం ఇచ్చిన సహాయ సహకారంతో ఆమె ఈ విజయం సాధించిందని తెలిపారు. ఒకవైపు ఉద్యోగం నిర్వహించుకుంటూ బాధ్యతలను నెరవేర్చుకుంటూ మరోవైపు కుటుంబ బాధ్యతలను నెరవేర్చుకుంటూ ఆటలలో ప్రతిభ చూపించి పతకం తీసుకొని రావడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. అలాగే మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని, దివ్యాంగులు కూడా ప్రోత్సాహం ఇస్తే అన్ని రంగాలలో ముందుకు దూసుకెళ్తారని అర్చన పతకం సాధించడమే దీనికి ఉదాహరణ అని మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా తెలిపారు. దేశం తరపున ఆడడం గొప్ప విషయమని అర్చన ఎంతో పట్టుదలతో క్రమశిక్షణతో ఈ ఘనతను సాధించిందని ఎసిడిపివో సుచరిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ స్రవంతి, సఖీ సిబ్బంది, ఐ సి పి ఎస్ సిబ్బంది, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు .

# మంజీరా పరివాహక ప్రాంతంలో ఫిఫ్త్ ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేయాలి



రైల్వే సదరసమితి అధ్యక్షులు గంగాజోగినాథ్

వాస్తవం : అందోల్

అందోల్ లోని మంజీర పరివాహక ప్రాంతంలో ఫిఫ్త్ ఫ్యూచర్ సిటీ కారిడార్ ఏర్పాటు చేయాలని రైల్వే సాధన సమితి చైర్మన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా జగినాథ్ అన్నారు. మంగళవారం జోగిపేటలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆల్ పార్టీస్ మీటింగ్ ఏర్పాటు చేశారు.ఇందులో ఆయన మాట్లాడుతూ ఎన్ హెచ్ 161 కలుపుతూ మంజీరా పరివాహక ప్రాంతంలో ఉన్న వందలాది ఎకరాల భూమిని దృష్టిలో ఉంచుకొని అక్కడ ఐటిసిటీ కారిడార్లను ఫ్యూచర్ సిటీకి ప్లాన్ చేయాలని ఆయన తెలిపారు. దీనికి అనువైన స్థలం మా ప్రాంతంలో ఉందని హైదరాబాద్కు దగ్గరలో ఉన్నందున ఈ కంపెనీలకు సౌకర్యం సులభం అవుతుందని తెలిపారు. అందులో తొందరలోనే ట్రిబుల్ ఆర్ అవుతున్నందున, ఐటీ ఫ్యూచర్ సిటీకి ఇంకా ఎంతో అనువుగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై ఇప్పటి కె కేంద్ర మంత్రులైన అమిత్ షా, పీయూష్ గోయల్, అశ్విన్ వైష్ణవ్ , కిషన్ రెడ్డి రఘునందన్ రావు లకు వినతి పత్రాలు అందజేశామన్నారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయంలో,మంత్రి శ్రీధర్ బాబులకు వినతి పత్రాలు అందజేశామన్నారు, దీనివల్ల ఇక్కడి ప్రాంత ప్రజలకు లక్షల మందికి ఉద్యోగ అవకాశా లభిస్తాయి అన్నారు. అలాగే భూములకు విలువ వస్తుందని,ఒక రైతుకు నాలుగు ఎకరాల్లో రెండు ఎకరాలు పోయిన ఇంకా రెండు ఎకరాలు సులభంగా డిమాండ్ పెరుగుతుంది అన్నారు. దీనికి అన్ని పార్టీల నాయకులు మద్దతు పలకాలని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డికి హైదరాబాద్ పరివాహక ఫీచర్ సిటీ లు ఏర్పాటు చేయాలని ఉద్దేశం ఉందని అది మన ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ఆయన ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి (టిఆర్ఎస్) ప్రభాకర్ గౌడ్( బిజెపి) మాజీ ఎంపీపీ (రామా గౌడ్) టిఆర్ఎస్ లు మాట్లాడుతు, ఇంత మంచి ఆలోచన కలిగిన విషయాన్ని అన్ని పార్టీలు ఏకీభవించి రాష్ట్ర, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఫిఫ్త్ కారిడార్ ఓపెన్ అయితే ఆందోల్ జోగిపేట అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రభాకర్ గౌడ్, ప్రభాస్, వెల్డింగ్ మా అన్నయ్య టిఆర్ఎస్ నుంచి బిక్షపతి, పైసల్, శ్రీనివాస్, లు పాల్గొన్నారు

గొల్లపల్లిలో ఫెర్టిలైజర్ షాప్‌ను

# జిల్లా ఇంఛార్జి కలెక్టర్ తనిఖీ

నిలువలు విక్రయాలపై ఆరా



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలోని ఫెర్టిలైజర్ షాప్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాప్‌లో యూరియా నిలువలు, అమ్మకాలు, బిల్లులు ఇతర వివరాలు పరిశీలించారు. ఈ పాస్ యంత్రం ద్వారా విక్రయాల వివరాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ....ఎరువుల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. సాగుకు సరిపడా ఎరువుల నిలువలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ తనిఖీలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, మండల వ్యవసాయ శాఖ అధికారి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

కొరటపెల్లి సర్పంచ్‌కి

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి సన్మానం



వాస్తవం : రామడుగు

మండలం లోని కొరటపెల్లి గ్రామంలో మూడవ సారి గ్రామ సర్పంచిగా ఎన్నికైన మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు వారి కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో పార్టీని పటిష్టపరిచేందుకు పని చేయాలని వారికి సూచించారు. నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరించాడానికి ముందుంటానని, గ్రామం అభివృద్దే లక్ష్యం గా పనిచేస్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహేశ్వరి తెలిపారు.

సిఐకి శుభాకాంక్షలు తెలిపిన

# ఏఐటీయూసీ నాయకులు



వాస్తవం : రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ జోన్ మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ కు సిపిఐ,ఏఐటీయుసి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఏఐటీయుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనపల్లి జైపాల్ రెడ్డి సిఐని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాటేదాన్ ప్రాంతంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులు అధిక సంఖ్యలో ఉంటారని వారికి సహాయ సహకారాలు అందించాలని సిఐని జైపాల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు టి. ఆనంద్, సాయిలు, రాజు, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం
# జిల్లా జాయింట్ సెక్రెటరీగా జి అనంత రాములు

వాస్తవం : కోదాడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీగా నడిగూడెం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ పెన్షనర్ గుండు. అనంత రాములు నియమితులయ్యారు. ఆయన వ్యాయామ ఉపాధ్యాయులుగా సుమారు మూడున్నర దశాబ్దాలు రంగారెడ్డి జిల్లాలో మరియు కేతేపల్లి, నడిగూడెం మునగాల మండలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులుగా పని చేసి రిటైర్ అయ్యారు. గత దశాబ్ద కాలంగా నడిగూడెం మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖకు నియామకం అయినారు. వీరి నియామకం పట్ల నడిగూడెం మండల యూనిట్ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్,కార్యదర్శి ఎల్ బాలాజీ,ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం హర్షం వెలిబుచ్చారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆ ర్ సీతారామయ్య,జిల్లా



అధ్యక్ష కార్యదర్శులు బొల్లు రాంబాబు,దండా శ్యామ్ సుందర్ రెడ్డి , నడిగూడెం మండల శాఖ కార్యవర్గానికి అనంత రాములు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మందికి జరిమానా

గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం మురళి

మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గత కొన్ని రోజుల నుంచి గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో తనిఖీ చేయగా 09 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా వారిని పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్ ముందు హాజరుపరచగా విచారణ చేసి 9 మందికి రూ 90 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి,ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి



ప్రమాదం, రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని అన్నారు. ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# విటిసిలో 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

వాస్తవం : రామగిరి

సింగరేణి వ్యాప్తంగా ఈనెల 8 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని విటిసి ని భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ జి.వి.కోటిరెడ్డి,సభ్యులు పర్యటించారు.వారికి ముందుగా విటిసి అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.ముఖ్య అతిథిగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ జి.వి.కోటిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ముందుగా విటిసి శిక్షణ నుంచే భద్రత, క్రమశిక్షణ పై అవగాహన కల్పించడం జరుగుతుందని, అనుక్షణం భద్రతతో విధులు నిర్వహించాలని అన్నారు. తదుపరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ విటిసి లో నేర్పి



నటువంటి భద్రతా నియమాలను పాటిస్తూ,అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని,గైర్హాజరు కాకుండా విధులు నిర్వహించాలని,బాగా చదువుకున్న వారు అంతర్గత పరీక్షలు రాసి పదోన్నతులు పొందాలన్నారు.అనంతరం తనిఖీ బృందం సంబంధిత రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఓటూజియం బండి సత్యనారాయణ,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శంకర్,తనిఖీ బృందం సభ్యులు వి.వి.మధుకర్, వి.వెంకటరాజు,మేనేజర్ సుజీత్,డివై ఎస్ఇ ఎ.శ్రీనివాస్,శిక్షకులుయం.వీరన్న, ఎన్.సాంబయ్య,ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంత్రికి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే

వాస్తవం :ఉప్పల్: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర గృహ నిర్మాణ,రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మంగళవారం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాన్ని బోడుప్పల్ కి తరలించవద్దు అని ,కాప్రా సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం నూతన భవనం ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి పత్రం అందజేసిన



ఉప్పల్ ఎమ్మెల్యే.సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్
## పల్లె ప్రతిమ పీవీ రావుకు ఘన సన్మానం



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్ వాసులు మంగళవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావును ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు వారికి పూలమాలలు వేసి,శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఇటీవల లక్ష్మీనగర్లో నెలకొన్న విద్యుత్,తాగునీరు,డ్రైనేజీ,రోడ్ల సమస్యలపై ఇప్పటికే వినతిపత్రం అందజేసిన నేపథ్యంలో,వాటిని ప్రాధాన్యతగా పరిష్కరించాలని సర్పంచ్ను కోరారు.గ్రామ అభివృద్ధితో పాటు కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ సహకారం ఉంటుందని సర్పంచ్ పల్లె ప్రతిమ హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు తెలిపారు. ప్రజల సమస్యలను సానుకూలంగా విని స్పందించిన సర్పంచ్పై విశ్వాసం వ్యక్తం చేస్తూ,అభివృద్ధి పనుల్లో కలిసి నడుస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్కు శుభాకాంక్షలు తెలిపారు.

## వికలాంగ వృద్ధుడిని
## షెల్టర్ హోమ్‌కు తరలించిన అధికారులు



వాస్తవం : రాజేంద్రనగర్

నిస్సహాయ స్థితిలో ఉన్న వికలాంగ వృద్ధుడిని గుర్తించి షెల్టర్ హోమ్ కు తరలించిన అధికారులు. మంగళవారం ఉదయం రాజేంద్రనగర్ సర్కిల్ జియో పెట్రోల్ పంపు సమీపంలోని ఫ్లై ఓవర్ పిల్లర్ నెంబర్ 201 క్రింద వికలాంగ వృద్ధుడు అచేతన స్థితిలో ఉన్నాడు. సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న జిహెచ్ఎంసి యూసిడి సెక్షన్ డిపిఓ స్వాతి, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అక్కడికి చేరుకున్నారు.శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధుడిని వైద్యం కోసం షెల్టర్ హోమ్ కు తరలించామని డిపిఓ తెలిపారు.

### చెన్నూర్ మండలం కాంగ్రెస్ నేత
## హేమన్నను తరిమిన ప్రజలు



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

బావ్ రావ్ పేట గ్రామంలో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ నేడు కాంగ్రెస్ అభ్యర్థి కోసం ప్రచారం నిర్వహించి డబ్బులు పంపిణీ చేసేందుకు వెళ్లిన కాంగ్రెస్ నేత హేమన్నను ఊరి నుండి తరిమేసిన గ్రామసులు.. గ్రామంలో ఎవరికీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయకుండా, ఏనాడూ తమను పట్టించుకోకుండా నేడు మా ఓట్ల కోసం ఊరిలోకి ఎందుకు వచ్చారని నిలదీసి, గ్రామం నుండి వెళ్లిపోవాలని మండిపడిన బావురావ్ పేట గ్రామస్తులు..

# మద్యం డబ్బు ఏరులై పారుతున్నాయి

ఎల్లారెడ్డిపేటలో ఎన్నికల వేళ రాజకీయ ఉత్కంఠ

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అధికార పార్టీకి చెందిన నాయకులు తమ అభ్యర్థిని గెలిపించేందుకు చివరి రోజు ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఓటుకు వెయ్యి రూపాయలు, ఇంటికి కిలో చికెన్, మద్యం, చీరల పంపిణీ కోసం ముందుగానే ఏర్పాట్లు చేసుకున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. ఉదయం నుంచే గ్రూపులుగా ఏర్పడి పలు కాలనీల్లో ఈ పంపిణీ కొనసాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే, ప్రజలు మాత్రం “డబ్బులు తీసుకున్నా ఓటు ఎవరికివ్వాలో మాకు తెలుసు” అంటూ స్పష్టంగా చెబుతున్నారు.ఈ వ్యవహారం అధికారులకు తెలిసినా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర ఆగ్రహం



వ్యక్తం చేస్తున్నాయి.మద్యం,డబ్బులు,చీరలు పంచుతున్న ప్రాంతాలకు వెళ్లి ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఎవరి ప్రలోభాలకు లోనుకావద్దని కోరుతున్నాయి.అలాగే, అక్రమంగా డబ్బులు పంచిన వారిపై తగిన సమయంలో గట్టి గుణపాఠం చెబుతామని బీఆర్ఎస్ నాయకులు చర్చించుకుంటున్నట్లు సమాచారం.మొత్తానికి ఎల్లారెడ్డిపేటలో మద్యండబ్బు రాజకీయాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.

# పేదోడికో న్యాయం బడా బాబులకు మరో న్యాయం

గజానికి ఒక రేటు ఫ్లోర ఒక రేటు

కార్పొరేషన్ అధికారులకు ఈ నిర్మాణాలు కనబడటం లేదా

ఏం జరిగితే మాకేంటి మా జేబులు నిండితే చాలు అనే

చందంగా కార్పొరేషన్ అధికారుల తీరు

ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి

మేడిపల్లి : వాస్తవం

జి హెచ్ ఎం సి సికింద్రాబాద్ సర్కిల్ బోడుప్పల్ పట్టణంలో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి.ఒక నిర్మాణానికి నిర్మాణ దారుని దగ్గర లక్షల రూపాయలు లంచాలు తీసుకొని బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ నిర్మాణాలు జరుగుతుంటే కమిషనర్ శైలజ అంటి ముట్టినట్టు వ్యవహరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. పేదవాడు 80 గజాలలో ఇల్లు నిర్మించుకుంటే వెంటనే జెసిబిల సహాయంతో కూలగొట్టి అధికారులకు ఈ బడా నిర్మాణాలు కనబడటం లేదా.... లేక బడా నిర్మాణదారులు ఇచ్చే లంచాలకు అలవాటు పడి అటు



వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఇంత విచ్చలవిడిగా నిర్మాణాలు జరుగుతుంటే మరి అధికారులు ఏమి చేస్తున్నట్టు... ఏం జరిగితే మాకేంటి మా జేబులు నిండితే చాలు అనే చందంగా అధికారులు తయారయ్యారని వాపోయారు.అధికారులు ప్రైవేట్ సైన్యాన్ని నిర్మించుకొని నిర్మాణ దారుల దగ్గర అందిన కాడికి దోచుకోవడం జరుగుతుందని తెలియజేశారు.ఇలాంటి అధికారులపై ఏసీబీ, ఇంటలిజెంట్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఇకనైనా లంచాలు తీసుకోవడం మాని బోడుప్పల్ పట్టణాన్ని అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

## సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో

# జయ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

వాస్తవం : కోదాడ

సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ లో కోదాడ జయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు అని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మంగళవారం తెలిపారు. ఐఐటి ఫౌండేషన్‌కు కొలమానంగా పరిగణించబడుతున్న డా ఎ ఎస్ రావు అవార్డు కౌన్సిల్ నిర్వహించిన 35వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో కోదాడకు చెందిన జయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రదర్శన చూపుతూ మొత్తం 10 ర్యాంకులు సాధించారు. ఈ పరీక్షల్లో 9వ తరగతి నుంచి టి వర్షిణి,ఎ.లిఖిత ప్రియ,ఎం తూర్పిక,ఎస్‌కె. మిన్హాజ్,టి నేహా,ఎస్‌కె.అష్రఫ్ అర్హత సాధించగా, 10వ తరగతి నుంచి ఎస్‌కె.అబ్దుల్ ముసావ్విర్, ఎస్.సోమసాకేత్ ,జి.లలితాదిత్య,పి.వికాస్ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారిని ఈ స్థాయికి తీసుకొచ్చిన అధ్యాపక బృందాన్ని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపా




ల్‌తో పాటు డైరెక్టర్లు జె. పద్మ, బి. జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు. వేణు అభినందించారు.జయ ఒలంపియాడ్ స్కూల్‌లో అమలు చేస్తున్న అత్యుత్తమ శిక్షణా విధానాల ద్వారానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు భవిష్యత్తులో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో కూడా ప్రవేశాలు సాధించే స్థాయికి చేరుకునేలా విద్యా ప్రణాళిక రూపొందించామని పేర్కొన్నారు. తమపై నమ్మకం ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలి

బీఆర్ఎస్ నాయకుల వినతి




మేడిపల్లి : వాస్తవం

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి వార్డుల విభజనకు సంబంధించి నూతన డివిజన్లపై ప్రిలిమినరీ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో, బోడుప్పల్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసీలో విలీనం చేసి డివిజన్‌గా మార్చిన పరిస్థితిలో నాలుగు డివిజన్లను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు ఉప్పరి విజయ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు టిఆర్ఎస్ నాయకులు చినింగళ్ళ సంతోష్, చంటి శివ, దానగల లక్ష్మణ్‌ల. రామగుల్ల శంకర్ కలిసి బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.బోడుప్పల్ ప్రాంతం జనాభా పరంగా విస్తృతంగా ఉండటంతో పాటు, అభివృద్ధి అవసరాలు అధికంగా ఉన్నాయని వారు తెలిపారు. ప్రజలకు మెరుగైన పాలన, సౌకర్యాల అందుబాటు కోసం నాలుగు డివిజన్లుగా విభజించడం అవసరమని పేర్కొన్నారు. జిహెచ్ఎం సి అధికారులు ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.

## విద్యార్థి దశ నుండే వ్యవసాయంపై

# అవగాహన పెంచుకోవాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



వాస్తవం : సూర్యాపేట

విద్యార్థి దశ నుండే వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.మంగళవారం వ్యవసాయ మార్కెట్ యార్డును ఎస్ ఎల్ ఎస్ స్కాలర్స్ స్కూల్ విద్యార్థులు సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో పంటల కొనుగోలు విధానం, నాణ్యత పరీక్షలు, తేమ శాతం కొలవడం వంటివి చూసి నేర్చుకోవాలని,రైతులు తమ పంటలను ఎలా అమ్ముకుంటారు, ప్రభుత్వం అందించే సౌకర్యాలు ఎలా ఉన్నాయో తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి యండి ఫసియోద్దీన్, ఎస్ ఎల్ ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, మార్కెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ సర్పంచ్ ఫోరం

# అధ్యక్షులుగా సామ తిరుపతిరెడ్డి

వాస్తవం : వేములవాడ

వేములవాడ రూరల్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా సామ తిరుపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వేము లవాడ పట్టణంలో మంగళవారం సర్పంచ్‌ల



సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ..నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవా దాలు తెలియజేస్తూ ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో రూరల్ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

హఫీజ్ పేట్,సాయినగర్‌లోని అంగన్వాడీ కేంద్రంకు

# నూతన భవనం నిర్మాణం చేయాలి



కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్,

వాస్తవం : శేర్లింగంపల్లి

ఈ రోజు హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ డివిజన్, సాయి నగర్ బస్తీ లోనీ అంగన్వాడీ కేంద్రంను సందర్శించి పలు సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ...సాయినగర్ బస్తీలో అంగన్వాడీ కేంద్రంను కిర్బీ షీట్లతో రూమ్ ఏర్పాటు చేసి వదిలేశారు, కరెంట్ వసతి లేక ఎండ వేడికి ఉబ్బరంతో చిన్న పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. వాష్ రూమ్ లేవు,అంగన్వాడీ కేంద్రం ముందర మస్కా కుంట చెరువు ఉండడం, ప్రహరీ గోడ లేక పోవడం ప్రమాదకరంగా ఉన్నది, మస్కా కుంట చెరువు మొత్తం చెత్త , బురదతో ఆ ప్రాంతం దుర్వాసనతో ఉన్నది. చెరువు వద్ద పరిశుభ్రత పాటించకపోవడం ,అక్కడ కనీస వసతులు లేక చాలా ఇబ్బందిగా ఉంటున్నారు. కావున అంగన్వాడీ కేంద్రం ఉన్న స్థలాన్ని ప్రభుత్వం ప్రహరీ గోడతో పాటు నూతన భవనం నిర్మించాలని ఈ సమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే పరిష్కారం చూపగలరని కోరారు. స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి,బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్,డివిజన్ బీజేపీ కార్యదర్శి సుబ్బారావు,డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్,డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు,బీజేపీ నాయకులు శ్రీకాంత్, కార్తీక్,లోకేష్,నిఖిల్,నాగరాజు మరియు స్థానిక బస్తీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర

## నాలుగవ మహాసభలకు పిలుపు



వాస్తవం : కాటారం

తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. గారేపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభల కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల పోరాటాలు, త్యాగాలను నాయకులు గుర్తు చేశారు. ఈ నెల28,29 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే మహాసభల్లో ప్రజలు,విద్యార్థులు,కార్మికులు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీపీఎఫ్ జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.






వేములవాడ రాజన్న అనుబంధ ఆలయాలకు

# రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణ





వాస్తవం : వేములవాడ

సమ్మక్క, సారలమ్మ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయం, శ్రీ నాగేశ్వర స్వామి ఆలయాలతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాటు చేశారు. దీంతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడుతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుడి చెరువు పార్కింగ్ ప్లేస్‌లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఉచిత దర్శనం, రూ.100 కోడె కట్టె దర్శనం కోసం ప్రత్యేక క్యూలైన్లు సిద్ధం చేశారు. వీఐపీ రోడ్‌తో పాటు ఆలయ పరిసరాల వివిధ ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశారు. సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో వేములవాడకు తరలివచ్చే భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇంచార్జి కలెక్టర్ అభినందన



వాస్తవం : సిరిసిల్ల

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల హస్త కళలు ప్రదర్శించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారిని అభినందించారు. హైదరాబాద్ లో ఇటీవల తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించగా,జిల్లాకు చెందిన సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలకు చెందిన బీ ఎస్ సీ (హానర్స్) డిజైన్ టెక్నాలజీ విద్యార్థులుఈ నెల 8 నుంచి 13 వరకు తమ నైపుణ్యంతో తీర్చిదిద్దిన ఫ్యాబ్రిక్ పెయింటింగ్స్, గార్మెంట్స్, పెయింటింగ్స్, ఆర్ట్ గ్యాలరీ ఉత్పత్తులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్ జిల్లా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను ఐ డీ ఓ సీ లో కలిశారు. వారి ఉత్పత్తులు పరిశీలించి ఇంచార్జి కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లావణ్య, పౌజియా బేగం, పల్లవి, తదితరులు పాల్గొన్నారు.







# సిర్పూర్ అడవుల్లో బయటపడ్డ మావోయిస్టుల స్థావరం

### 16 మంది అరెస్ట్



**ఆసిఫాబాద్:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ) మండలంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పట్టుబడ్డారు. సోమవారం రాత్రి సిర్పూర్ అడవుల్లో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో వారికి తారసపడిన 16 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో మావోయిస్టులు వారి స్థావరాలను మారుస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ నిఘా విభాగం సమాచారం అందించడంతో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, స్పెషల్ పార్టీ పోలీసులు సిర్పూర్ (యూ) అడవుల్లో కూంబింగ్ నిర్వహించగా.. మావోయిస్టు స్థావరం కనిపెట్టారు. దీంతో చాకచక్యంగా వ్యవహరించి మావోయిస్టులను పట్టుకున్నారు. మొత్తం 16 మంది మావోయిస్టులను పట్టుకున్నట్లు ఏఎస్పీ చిత్తరంజన్ తెలిపారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు, 7 పురుషులు ఉన్నట్లు తెలిసింది. ఇందులో జిల్లా కమాండెంట్ సభ్యుల స్థాయి కేడర్‌లో నలుగురు ఉన్నట్లు సమాచారం. పట్టుపడ్డ వారిని డీజీపీ కార్యాలయానికి తరలించినట్లు తెలిసింది.

### బీఆర్ఎస్ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం

# ఈ నెల 21కి వాయిదా

**హైదరాబాద్:** ఈ నెల 19న జరగాల్సిన బీఆర్ఎస్ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం వాయిదా పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా వేయడం జరిగింది. ఈనెల 21న కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు.కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నది. గోదావరి, కృష్ణ జలాలను కొల్లగొడు తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హకులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ ఎస్ భావిస్తున్నది. ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రజా ఉద్యమాలు ఎలా చేపట్టాలనే అంశంపై పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అధినేత కేసీఆర్ లోతుగా చర్చించనున్నారు.



# ప్రధాని మోదీతో భేటీ విషయాలను లీక్ చేసిందెవరు

### .. కిషన్‌రెడ్డి ఫైర్

**ఢిల్లీ, డిసెంబరు16 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీ వేదికగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నిం చారు. ఎవరో కావాలనే ఈ విషయాల ను లీకు చేశారని ఫైర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి.కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారె వరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.



# మస్క్ సరికొత్త రికార్డు..

### 600 బిలియన్ డాలర్ల సంపద కలిగిన తొలి వ్యక్తిగా ఘనత



అమెరికన్ టైకూన్, ప్రపంచ కుబేరుడు,టెస్లా బాస్ ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డును నెలకొల్పారు. వ్యక్తిగత సంపద పరంగా మస్క్ ఏకంగా 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు . తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా మస్క్ చరిత్ర సృష్టించారు. మస్క్ స్థాపించిన అంతరిక్ష సంస్థ స్పేస్ఎక్స్ విలువ 800 బిలియన్ డాలర్లకు చేరుకుని, ఐపీఓగా వచ్చే అవకాశం ఉందనే వార్తల నేపథ్యంలో ఆయన సంపద ఈ స్థాయికి పెరగడం విశేషం.వచ్చే ఏడాది స్పేస్ఎక్స్ పబ్లిక్‌లోకి వెళ్లడానికి సిద్ధమవుతోందని రాయిటర్స్ గత వారం నివేదించిన విషయం తెలిసిందే. స్పేస్ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42% వాటా ఉంది. ఈ సంస్థ వాల్యూ పెరగడంతో మస్క్ సంపద కూడా వృద్ధి చెందింది. ఒక్క రోజులోనే 168 బిలియన్ డాలర్లు పెరిగి సోమవారం మధ్యాహ్నం సమయానికి మస్క్ నికర సంపద దాదాపు 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. ఇక ఈ ఏడాది అక్టోబరులో మస్క్ నికర సంపద 500 బిలియన్ డాలర్లు దాటిన సంగతి తెలిసిందే. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగువకు పడిపోయింది.ఆ తర్వాత మస్క్ సంపద పెరుగుతూ వస్తోంది. ఈ మూడేళ్లలోనే మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లు దాటడం విశేషం. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ కుబేరుడు ఈ స్థాయిలో సంపదను ఆర్జించలేదు.

# తెలంగాణలో వక్ఫ్ భూములపై దృష్టి పెట్టాం

### మంత్రి అజారుద్దీన్



**హైదరాబాద్, డిసెంబరు16 :** తెలంగాణలో వక్ఫ్ భూములపై దృష్టి పెట్టామని తెలంగాణ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ వ్యాఖ్యానించారు. ప్రత్యేకంగా ఉమ్మీద్ పోర్టల్ ఏర్పాటు చేస్తున్నామని.. ఇందుకోసం కొంత సమయం పడుతుందని పేర్కొన్నారు. ఉమ్మీద్ పోర్టల్‌లో గత 10 రోజులుగా టెక్నికల్ ఎర్రర్ ఏర్పడిందని చెప్పుకొచ్చారు మంత్రి అజారుద్దీన్.వక్ఫ్ భూముల ఎన్‌రోల్‌మెంట్‌కు కొంత సమయం పడుతుందని తెలిపారు. తప్పుడు పత్రాలతో భూములను అప్‌లోడ్ చేస్తే రిజెక్ట్ అవుతాయని వివరించారు. మంగళవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మొత్తం 63,180 ఎకరాల ఆస్తులు ఉన్నాయని తెలిపారు. వీటిలో 46 వేల ఎకరాల భూములు పోర్టల్‌లో నమోదు కాలేదని చెప్పుకొచ్చారు. 16,700 ఎకరాల భూములు పోర్టల్‌లో ఎక్కించారని వెల్లడించారు మంత్రి అజారుద్దీన్. పోర్టల్‌లో భూముల వివరాలు నమోదు చేయడానికి మరికొంత సమయం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామని వివరించారు. గురుకులాల్లో ఫుడ్ పైయిజనింగ్ విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.